BHARATH SAMACHAR DIGITAL

17, జూన్ 2026, బుధవారం భారత్ సమాచార్

ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం



భారత్ సమాచార్, నిర్మల్ జిల్లా: నిర్మల్ జిల్లా భైంసా మండలం మహాగాం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసాన్ని ఉపేంద్ర జోషి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.కృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో చేరిన విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు బుక్స్, రెండు జతల యూనిఫామ్స్ అందజేయడం జరుగుతుందన్నారు. బడీడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కనక రాజు, ఉపాధ్యాయులు హరీష్, రాగిణి, అభిషేక్, శ్రీలత విద్యార్థులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar